31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం,ఆగస్టు 23 ,2026 పేజీలు : 8

### మత్స్యకారుల సొసైటీలకు పూర్తి స్థాయిలో

## ప్రభుత్వ సహకారం అందించాలి

**మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 22:** మత్స్యకారుల సొసైటీలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సహకారం అం దించాలని మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్, చెర్లకొండాపూర్ గ్రా మాల మత్స్య సహకార సంఘాలు ఏకగ్రీ వంగా ఎన్నికైన సందర్భంగా నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తోపారపు రజనీకాంత్ తదిత రులు జగిత్యాలలోని మాజీ మంత్రి, బీఆర్ఎస్ -మిగతా 2లో

# మట్టి కిందే మగ్గుతున్న శాతవాహన చరిత్ర

- తెలుగుగడ్డపై ప్రపంచ వ్యాప్త చరిత్ర కనుమరుగు కావల్సిందేనా?
- "శాతవాహనుల రాజధాని కోటిలింగాల"ను పట్టించుకునే వారేలేరా?
- కోటిలింగాలలో శాతవాహన చారిత్రక మ్యూజియం ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర మంత్రి అడ్లూరి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణలు స్పందించి చర్యలు చేపట్టాలి



చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 22 : దక్షిణ భారతాన్ని 300 ఏళ్ళ పాటు ఏలిన తెలుగుజాతి గర్వించదగ్గ శాతవానుల చరిత్ర మట్టిలోకలిసి కనుమరుగు కావలసిందేనా, తెలుగు బాషకు ఆధ్యు లైన శాతవాహనుల మొదటి రాజధాని తెలంగాణ రాష్ట్రం జగిత్యాలజిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల ప్రాంతంగా పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించినప్పటికి, ఈ చారిత్రక ప్రాంత అభివృద్ధి గురించి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం విచారకరం. శాతవాహన మొదటి రాజైన సిముఖుడు (శ్రీముఖుడు ) కోటిలింగాల గోదావరి తీరం లో శత్రు దుర్భేధ్యమైన రాజకోటను నిర్మించి ఇక్కడి నుండే శాతహహన సామ్రాజ్యాన్ని భారతదేశ మంతటా విస్తరించినట్లు, దాదాపు 30 మంది రాజులు 10 రాష్ట్రాలను జయించి దక్షణ భారతాన్ని ఏలినట్లు చారిత్రక ఆధారాలు లభ్యమైనట్లుశాస్త్రవేత్తలు పేర్కొన్నారు. 1979లో కోటిలింగాల ప్రాంతంలోపురావస్తుశాఖ చేపట్టిన త్రవ్వకాల్లోలభ్యమైనసీసం,రాగి, నాణాలు,శాసనాలతోపాటు వారు పాలించిన పది రాష్ట్రాల్లో దొరికిన వెండి, బంగారు నాణాల పరిశోదన లో శాతవాహనులకాలంలోనే తెలుగుబాష వ్యాప్తిచెందినట్లు "కోటిలింగాల" శాతవాహనుల మొదటిరాజధానిగా గుర్తించినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన, తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమైన కోటిలింగాల శాతవాహనుల చారిత్రక ప్రదేశాన్ని ఇప్పటికే అభివృద్ధి చేసి చరిత్రను బావి తరాలకు అందించాల్సిన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తమకేమిపట్టనట్లు వ్యవహారిస్తున్నారు. ఈనాటికి దానిగురించి పట్టించుకునే నాతుడే -మిగతా 2లో





## ప్రజల కోసం ప్రశ్నించే వాడే దేశ భక్తుడు

**-మల్ల రాజిరెడ్డి,మాజీ మావోయిస్టు నేత**



**పెద్దపల్లి, చురకలు ప్రతినిధి :** దేశంలో మారిన పరిస్థితులపై ప్రజా స్వామిక వాదులు,మేధావులు, రాజకీయ విశ్లేషకులు వామపక్ష నేతలు,ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించాలి.వారే నిజ మైన మేధావులు,దేశభక్తులుగా నిలిచిపో తారని మాజీ మావోయిస్టు సంగ్రామ్ అభిప్రాయపడ్డారు.మాజీ విప్లవ మిత్రులను కలిసి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) మాజీ సెంట్రల్ కమిటీకి చెందిన మల్లా రాజిరెడ్డి తెలిపారు పెద్దపల్లికి శనివారం వచ్చిన మల్లా రాజిరెడ్డి 80,90, దశకామ్ నాటి రోజుల్లో కలిసి పని చేసిన మిత్రులను కలిశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏ మార్గాన్ని కోరుకుంటున్నారో,ఎలాంటి ఉద్యమాలను చేపట్టాలో వారితోనే విస్తృతమైన అవగాహన ఉన్న శక్తులను కలుస్తున్నట్లు ఆయన చెప్పారు.ప్రజాస్వామిక పద్ధతుల్లో ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన యువతకు ఉద్యోగ అవకాశాల సమస్య,ఇతర మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సంఘటితమై తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య, చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రత్యేకంగా యువత, నిరుద్యోగుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వాలను ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో ఎక్కడా చూసిన అసంతృప్తి ఆగ్రహం దాగి ఉందన్నారు పెల్లుబికిన ఆందోళన ఢిల్లీ నుంచే కాదు,జార్ఖండ్‌లో-మిగతా 2లో

### ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ

## నిర్మాణ పనులు చేపట్టాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**చురకలు ప్రతినిది,రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22 :** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి -మిగతా 2లో

## రూపా రెడ్డి హత్యను నిరసిస్తూ స్మైల్ స్కూల్ భారీ ర్యాలీ




**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 22 :** నల్గొండలో ఇటీవల జరిగిన రూపా రెడ్డి హత్యను నిరసిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ హనుమకొండ జిల్లాలో స్మైల్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక డీఈఓ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో స్మైల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసవర్మ, వైస్ ప్రిన్సిపాల్స్ త్రివేణి, శ్వేతలతో పాటు స్మైల్ పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసవర్మ మాట్లాడుతూ... రూపా రెడ్డి హత్య అత్యంత విషాదకరమని, ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా ఆలోచింపజేస్తోందని అన్నారు. పిల్లలు, యూత్ బాట తప్పుకుండా ఉండేందుకు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. అనంతరం బాధితురాలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు.

## అరవింద హైస్కూల్‌లో ఘనంగా రెడ్ డే వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 22 :** నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జీ) లోని అరవింద హైస్కూల్‌లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులతో రెడ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎరుపు రంగు ప్రాధాన్యతను తెలియజేస్తూ ఉపాధ్యాయులు వివిధ వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పాఠశాల ఆవరణ అంతా ఎరుపు రంగు దుస్తుల్లో ఉన్న చిన్నారులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందంతో పాటు రంగులపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడింది. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. చిన్నారులు ఆనందోత్సాహాలతో, కేరింతలతో రెడ్ డే వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## ప్రతి నీటిబొట్టును కాపాడుకుందాం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 22 :** నీటిని వృధా చేయకుండా ప్రతి నీటిబొట్టును కాపాడుకుని గ్రామీణ ప్రాంతాల్లో పంట భూములో ఊటకుంటాలను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ మహేందర్ అన్నారు. శనివారం మెట్ పల్లి మండలంలోని రామాలచ్చకపేట్, ఆత్మకూర్ గ్రామాల్లో జలసిరి కార్యక్రమంలో భాగంగా పంటకుంట నిర్మాణానికి ఎంపీడీఓ మహేందర్ చేతుల మీదగా భూమిపూజా చేసి పనులను ప్రారంభించారు. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ పంట కుంట, గ్రామానికి నీటి నిల్వల ఏర్పాటు ద్వారా వర్షపు నీటిని సంరక్షించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజారాం, ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, అరికంటి నరేష్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్ మహిపాల్, కిషోర్, రాజశేఖర్, సత్యనారాయణ, విఓఏలు రైతులు ఉన్నారు.

# మట్టి కిందే మగ్గుతున్న శాతవాహన చరిత్ర

**మొదటి పేజీ తరవాయి....** లేడు. పురావస్తుశాఖరెండుదఫాలు గా కోటిలింగాలలో త్రవ్వకాలు చేపట్టి శాతవాహనుల విలువైన చరిత్రను వెలికి తీసినప్పటికి, మరిన్ని త్రవ్వ కాలు జరిపేందుకు పురావస్తుశాఖ ప్రయత్నించినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించలేదని తెలిసింది. ఎక్కడలభ్యంకాని"సిముఖుడి"చరిత్ర కేవలం కోటిలింగాల ప్రాంతంలోనే లభ్యం కావడం, ఇక్కడ లభ్యమైనవివిధ రకాల నాణాలు, అవశేషాలు,శాసనాల ఆధారంగా శాతవాహన రాజధాని కోటిలింగాల గా పురావస్తు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ శాతవాహహన చారిత్రక నాణాలు,అవశేషాలను కరీంనగర్, హైదరాబాద్ పురావస్తు శాఖ మ్యూజియాల్లో భద్రపరచడం, త్రవ్వకాలు జరిపిన కోటిలింగాల ప్రదేశంలో రైతులు వ్యవసాయ పంటలసాగు చేయడంవల్ల మట్టి క్రిందనే చరిత్ర ఆనవాళ్లు కప్పబడి ఉండడంతో ఇక్కడికి వచ్చేదేశ విదేశీ చరిత్రకారులకు చరిత్ర ఆనవాళ్లు కనబడక పోవడంతో నిరాశకు గురౌతున్నపరిస్థితి. దీనివల్ల ఇక్కడ లభ్యమైన చారిత్రక అవశేషాలతో ఒక మ్యూజియం ఏర్పాటు చేసి చరిత్రను భావితరాలకు అందిస్తే భాగుంటుందని చరిత్రకారులు కోరుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్రానికే తలమాణిక మైన 2వేల ఏళ్ల క్రితం నాటి శాతవా హనుల రాజధాని కోటిలింగాల ప్రాంత చరిత్రను బావితరాలకు అందించే చర్యలుచేపట్టాలని, శాతవాహన రాజధానిగా ప్రసిద్ధి చెందిన కోటిలింగాల ధర్మపురి నియోజక వర్గంలో ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లు స్పందించి పురావస్తుశాఖఅధికారులు, శాస్త్రవేత్తలతో సమీక్షించి ఈ చారిత్రక ప్రాంతఅభివృద్ధికోసం వెంటనే చర్యలు చేపట్టాలని చారిత్రక అభిమానులు కోరుతున్నారు.

# మత్స్యకారుల సొసైటీలకు పూర్తి స్థాయిలో...

**మొదటి పేజీ తరువాయి....** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన మత్స్య సహకార సంఘాల సభ్యులను జీవన్‌రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని కుల వృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆరంభం నుంచే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులు, కుంటలపై మత్స్యకారులు, గంగపుత్రులు, ముదిరాజులకు ఆధిపత్యం కల్పించారని పేర్కొన్నారు. అయితే కొన్ని గ్రామాల్లో మత్స్యకారుల సొసైటీల ఏర్పాటుకు భూస్వామ్య వర్గాలు ఆటంకాలు సృష్టిస్తున్నాయని అన్నారు. గంగపుత్రులు, ముదిరాజుల విజ్ఞప్తి మేరకు అధికారులు చొరవ తీసుకుని ఆయా గ్రామాల్లో మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. చేపనారును వర్షాకాలం ప్రారంభంలోనే చెరువుల్లో వదలాల్సి ఉండగా, డిసెంబర్, జనవరి నెలల్లో పంపిణీ చేయడం వల్ల చేపనారు ఆశించిన స్థాయిలో వృద్ధి చెందడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో చేపనారు పంపిణీ చేయక పోవడంతో మత్స్యకారులు ఆశించిన ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. జగిత్యాల జిల్లాలో 700కు పైగా చెరువులు ఉన్నప్పటికీ గత ఏడాది కేవలం 250 చెరువులకు మాత్రమే చేపనారు పంపిణీ చేశారని తెలిపారు. చెరువుల విస్తీర్ణానికి అనుగుణంగా చేపనారు పంపిణీకి సంబంధించిన నిధులను మత్స్యకారుల సొసైటీలకు నగదు రూపంలో అందించాలని కోరారు. సొసైటీలకు నిధులు అందిస్తే మత్స్యకారులు నాణ్యమైన చేపనారును సకాలంలో కొనుగోలు చేసి చెరువుల్లో వదిలే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని మత్స్యకారులతో సొసైటీలు ఏర్పాటు చేసి చెరువులు, కుంటలపై వారికే పూర్తి ఆధిపత్యం కల్పించాలని జీవన్‌రెడ్డి అన్నారు. చెరువుల ఆక్రమణలను అరికట్టకపోవడం వల్ల చెరువుల విస్తీర్ణం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి భూగర్భ జలాలు సైతం తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాలలోని మోతే, ముప్పారపు, కల్లేపల్లి చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపించారు. ముప్పారపు చెరువును ఆక్రమించి రియల్ ఎస్టేట్‌కు వినియోగిస్తున్నారంటూ రైతులు, మత్స్యకారులు ఆందోళనలు చేసినప్పటికీ అధికారుల్లో స్పందన లేకపోవడం ప్రభుత్వ యంత్రాంగం నిర్వీర్యమైందనడానికి నిదర్శనమని విమర్శించారు. చెరువుల్లో మట్టి పోసి ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెరువులు ఆక్రమణలకు గురికాకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు.

## ప్రజల కోసం

# ప్రశ్నించే వాడే దేశ భక్తుడు

**మొదటి పేజీ తరువాయి....** వ్యక్త పరుస్తున్న విద్యార్థుల భవిష్యత్ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా చూసిన మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఇతర ఆకృత్యాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలకు భద్రత కల్పించడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు చట్టబద్ధమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, వారి భూములు, అటవీ హక్కులు, జీవనోపాధిపై ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను, అటవీ హక్కులను పరిరక్షించేందుకు చట్టపరమైన మార్గాల్లో ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే దళితులు, మైనారిటీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ న్యాయపరమైన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, ప్రజల హక్కులను కాపాడేందుకు శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రజలను చైతన్యపరిచి ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని మల్లా రాజిరెడ్డి పేర్కొన్నారు. రాజిరెడ్డిని కలిసిన వారిలో మాజీ నక్సల్స్ బోడకుంటి సత్యన్న,ఆవుల రాజమౌళి,కొత్తూరు లింగన్న,ఎరుకల్ రాజన్న,బాబు,పానుగంటి సత్యన్న,బాలన్న,కంది చొక్కారెడ్డి. అడప లక్ష్మణ్,తిరుపతి రమాపద్మ.వసంతక్క,మూడుమడుల మల్లన్న,సీనియర్ జర్నలిస్ట్ కట్టా నరేందర్,ప్రజాఫ్రంట్ నాయకులు గాండ్ల మల్లేశం,గుమ్మడి కొమరయ్య,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి శ్రీమాన్ తదితరులు కలుసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం వాతావరణంగా మారింది.

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ...

**మొదటి పేజీ తరువాయి....** జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ దుష్ప్రచారానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ నివేదిక చెంప పెట్టు

**చురకలు ప్రతినిధి జగిత్యాల, ఆగస్టు 22:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుష్ప్రచారానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ నివేదిక చెంప పెట్టు అని కొరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మేడిగడ్డలో ఒక బ్లాక్లోని రెండు పియర్కు మాత్రమే సమస్య ఉన్నట్లు నివేదిక వెల్లడించిందని, కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ ఒక్కటే కాదని, తమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు ఉన్న మొత్తం నీటి ఎత్తిపోతల వ్యవస్థను చూడాలన్నారు. కాళేశ్వరంపై రాజకీయ కక్షతో తెలంగాణకు వచ్చిన నీటిని సద్వినియోగం చేసుకోకుండా కిందకు వదిలేశారని విమర్శించారు. సిడబ్ల్యుపిఆర్ఎస్ నివేదికలో కాళేశ్వరం నిర్మాణ నాణ్యత బాగుందని, కాంక్రీట్ నాణ్యత అత్యుత్తమంగా ఉందని పేర్కొన్నట్లు తెలిపారు.

## అంగన్వాడి చిన్నారులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

**-ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు, 22 :** పట్టణంలోని 13వ వార్డు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో కలిసి అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. అందులో భాగంగానే చిన్నారులకు ఉచితంగా యూనిఫాంలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను చిన్నారులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన.. నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు పిలుపు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,22 :** తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ (టి పి - జే ఎ సి) పిలుపు మేరకు పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను శక్తి లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద టి పి - జే ఎ సి కోరుట్ల యూనిట్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం లంచ్ విరామ సమయంలో నిరసన చేపట్టారు. సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి - శక్తిలో విలీనాన్ని నిలిపివేయాలి అంటూ నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ ప్రత్యేకత, స్వయంప్రతిపత్తిని కాపాడాలని, శక్తిలో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని టి పి - జేఏసి కోరుట్ల యూనిట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు, సాంకేతిక విద్యా రంగ ప్రయోజనాలు, సిబ్బంది హక్కులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు కోరారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రధాన డిమాండ్ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి శక్తి లో విలీనాన్ని నిలిపివేయాలి.

## ఎమ్మెల్యేను కలిసిన టౌన్ ఎస్ఐ



**చురకలు విలేకరి, జగిత్యాల ,ఆగస్టు 22 :** జగిత్యాల టౌన్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేష్ శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మహేష్ మొక్కను అందజేశారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం

**-కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నాం**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (22) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డు లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మకపేట్ గ్రామంలో శనివారం స్మార్ట్ కార్డులను సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా కృష్ణా రావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు .అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు, రేషన్ ద్వారా నాణ్యమైన సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బుస రాజేశ్వర్ పాల్గొన్నారు.

# 1 మెగావాట్ పీఎం-కుసుమ్ సోలార్ ప్లాంట్ ప్రారంభం

**-చౌలమద్ది సబ్‌స్టేషన్‌లో గ్రిడ్ కు అనుసంధానం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (22) :** జగిత్యాల జిల్లా ఆరెపేట గ్రామంలో 1 మెగావాట్ పీఎం-కుసుమ్ సోలార్ ప్లాంట్లు సమీప 33/11 కేవీ సబ్‌స్టేషన్ చౌలమద్ది వద్ద జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ బొంకూరి సుదర్శనం గ్రిడ్ కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎం-కుసుమ్ పథకం ఎంతో లాభదాయకమని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు అన్నదాతగా ఉన్న రైతన్న విద్యుత్ ప్రదాతగా మారి హరిత ఇంధన ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 23 దరఖాస్తుదారుల్లో నేటి వరకు మొత్తం ఐదు పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులు గ్రిడ్ కు అనుసంధానం జరిగిందని, వీటి సామర్థ్యం 5 మెగావాట్లు అని చెప్పారు. రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 95 మంది రైతులు ఈ పథకం కింద నమోదు చేసుకొని 125.9 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఎన్పీడీసీఎల్ సంస్థతో 25 ఏండ్ల కొరకు పీపీఏ అగ్రిమెంట్లు చేసుకున్నారని, వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు రూ.3.13 చొప్పున డిస్కం చెల్లిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు 11 ప్లాంట్లు 15 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాయని పేర్కొన్నారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ నుండి రోజుకు సుమారు 4500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ఏటా 16 లక్షల యూనిట్లకు పైగా జరిగే ఉత్పత్తి పై మొత్తం రూ.56 లక్షల ఆదాయం సమకూరుతుందని, ఒక మెగావాట్ ప్లాంటుకు రూ.3.5 కోట్లు ఖర్చు అవుతుందని, బ్యాంకర్లు 85 శాతం పెట్టుబడి సమకూరుస్తున్నారని, తమ పెట్టుబడి పదేళ్లలో వాపసు వస్తుందని చెప్పారు. అగ్రిమెంట్లు చేసుకున్న రైతులు త్వరితగతిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోపు ఉత్పత్తి ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్కం డీఈలు మధుసూదన్, గంగారాం, శ్రీనివాస్ గౌడ్, ఏడీఈ లు రవి, శ్రీధర్, జీటి వెంకటేశ్వర్లు, ఏఈలు రమేష్, శ్రీనివాస్, జ్యోతి, ప్లాంట్ యజమాని పుదుకరం నరసింహారెడ్డి, ఏలేటి నరేందర్ రెడ్డి, హర్షిత్ ఇన్ఫ్రా సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు






**చురకలు విలేకరి,కోరుట్ల ఆగస్టు 22 :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. శనివారం కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో పర్యటించిన జువ్వాడి నర్సింగ్ రావు ముందుగా ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తాగునీరు పారిశుద్ధ్యం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరమైన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జువ్వాడి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతలక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితేనే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందుతుందని పేర్కొన్నారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రైతు కుటుంబాన్ని జువ్వాడి నర్సింగ్ రావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల రైతు బీమాచెక్కును అందజేశారు. కుటుంబానికి జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో రైతు బీమాపథకం ఎంతో ఉపయోగకరమని, అర్హత ఉన్న ప్రతి రైతు కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని జువ్వాడి నర్సింగ్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల మాజీ అధ్యక్షులు వార్డు సభ్యులుపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నో బ్యాగ్ డే సందర్భంగా పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్ సందర్శన




**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 22 :** నాలుగో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కోరుట్ల పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అవసరాన్ని బట్టి మాత్రమే సెల్‌ఫోన్‌ను వినియోగించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసుల సహాయం తీసుకోవచ్చని చెప్పారు. సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఐ సమాధానాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల విధులు, స్టేషన్‌లో జరిగే కార్యకలాపాలను వివరించి విద్యార్థులకు స్టేషన్‌ను చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్యామ్‌రాజ్, గంగాధర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, పోస్టుమాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, గంగారెడ్డి, రజని, మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య అధ్యాపక పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 22 :** జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 69 వైద్య అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో నం: 1276 ప్రకారం కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు -11 పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు, మొత్తం 69 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 24.08.2026 ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని సూచించారు. అభ్యర్థులు విద్యార్హతలు, అనుభవం, రిజిస్ట్రేషన్ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. పోస్టుల వారీగా అర్హతలు, ఎంపిక విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర పూర్తి వివరాలను అధికార వెబ్సైట్లలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ నియామకాలతో జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా సిబ్బంది అందుబాటు పెరిగి, వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## మున్సిపల్ చైర్పర్సన్ నాగలక్ష్మికి మాతృవియోగం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 22 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి తల్లి కట్కం గంగమ్మ (88) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గంగమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ఎమ్మార్పీఎస్ తదుపరి లక్ష్యం

### -వర్గీకరణతో ఉద్యమం ఆగదు అణగారిన వర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 22 :** ఎస్సీ వర్గీకరణ సాధించినంత మాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముగియదని ఇకపై సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం వారి సమస్యల పరిష్కారమే ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, దూమాల గంగారం మాదిగ అన్నారు. శనివారం కోరుట్ల నియోజక వర్గంలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ మాదిగ సంక్షేమ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ నూతన మండల కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చెట్టుపెల్లి లక్ష్మణ్, దూమాల గంగారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ నూతన మండల, గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలానికి నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. వర్గీకరణతో ఉద్యమం ఆగదని, ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యమని స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల సమస్యలకే పరిమితం కాకుండా అన్ని అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం సామాజిక,మానవీయ పోరాటాలు నిర్వహించిందన్నారు. అందుకే ఇతర కుల, సామాజిక ఉద్యమ సంఘాలకు ఎమ్మార్పీఎస్ ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బంగారి హరిదాస్, అధికార ప్రతినిధిగా కొత్తపెల్లి తిరుమల్, ఉపాధ్యక్షులుగా చిట్టాపురం రాజేష్, ఉల్లంగ్ మహేష్, రాచర్ల అర్జున్, గోని నరేష్, కనుక దినేష్‌లను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా చెప్యాల మోహన్, రాజన్న, కనుక గంగాధర్, చెప్యాల నరేష్‌లను ఎంపిక చేశారు. మాదిగ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలిగా బొబ్బిలి ముత్తమ్మ,అధికార ప్రతినిధిగా గజ్జల రాజేశ్వరి,ఉపాధ్యక్షులుగా చెప్యాల సుచిత్ర,గొర్రె రమ,గొర్రె గంగు, సుద్దాల పుష్ప,చిట్యాల పవిత్ర, లావణ్య, బీర్కుల విజయ,వసంత,జ్యోతి,ప్రమోద, రాజకళ, రాజేశ్వరి,విజయ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు,ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సీడీఎంఏ ఆదేశాలు అమలు చేయాలి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 22 :** మున్సిపల్ కార్మికులకు సీడీఎంఏ జారీ చేసిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి ఎండీ ఉస్మాన్, జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్రను కలిసి సీడీఎంఏ కమిషనర్ కార్యాలయం నుంచి జారీ చేసిన మెమో నెం. 1036113/2026/జి2, తేదీ 17-08-2026ను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ ఉస్మాన్ మాట్లాడుతూ ప్రతి నెల కార్మికుల వేతనాల నుంచి మినహాయించే ఈపీఎఫ్,ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్లను యాజమాని, ఉద్యోగి వాటాలతో సహా సంబంధిత పీఎఫ్, ఇన్సూరెన్స్ కార్యాలయాలకు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈపీఎఫ్ వెబ్‌సైట్‌లో వివరాలను ఎలాంటి విస్మరణ లేకుండా అప్‌డేట్ చేసి, కార్మికులకు పీఎఫ్ స్లిప్పులు అందించాలని అన్నారు. మినహాయించిన డీఏ బకాయిలను రెగ్యులర్ కార్మికులు, ఉద్యోగుల సంబంధిత పీఎఫ్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూఎల్‌బీలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, ఆయిల్, సబ్బులు, చెప్పులు తదితర భద్రతా పరికరాలు, సంక్షేమ సామగ్రిని తగిన పరిమాణంలో తప్పనిసరిగా అందించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంవత్సరానికి 15 రోజుల సాధారణ సెలవులు (క్యాజువల్ లీవ్) కల్పించాలని,సెలవులు వినియోగించుకున్నందుకు వేతనంలో కోత విధించకూడదని అన్నారు. రొటేషన్ పద్ధతిలో వారానికి ఒక రోజు వీక్లీ ఆఫ్‌తో పాటు సంవత్సరానికి 8 జాతీయ పండుగ సెలవులు కల్పించాలని కోరారు. సీడీఎంఏ జారీ చేసిన ఆదేశాలను కోరుట్ల మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో అమలు చేసి కార్మికుల హక్కులను పరిరక్షించాలని వారు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాగుట్ల సాయి, తెడ్డు సాయి, బోలుమల్ల గంగారం, చిట్యాల ప్రవీణ్,తెడ్డు గంగ నరసయ్య, జంపయ్య, మారుతి, కోటేష్, శ్రీధర్ తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డికి ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 22 :** నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాపంగా శనివారం పట్టణంలోని శాస్త్రి విగ్రహం వద్ద మెట్పల్లి పట్టణ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కొవ్వత్తులతో నివాళులర్పించారు. రూపారెడ్డి హత్యకు కారకులైన వారిని కఠిన శిక్షించాలని,ఉపాధ్యాయుల రక్షణకు చట్టాన్ని తీసుకరావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోకల సత్యనారాయణ,దొంతుల చిన్నయ్య,సంగీత,తోట నరేందర్, సురేందర్, కైలాస్ పాల్గొన్నారు.

## ఖాన్ అకాడమీ కోర్సులో పాఠశాలకు జిల్లా స్థాయిలో నాల్గవ స్థానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం,ఆగస్టు (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ ఎం.పీ.యూ.పీ.ఎస్ పాఠశాల ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ కోర్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో నాల్గవ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక శనివారం మెడల్స్ అందజేశారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత కృషి చేసి డిజిటల్ విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఖాన్ అకాడమీ కోర్సులు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. విద్యార్థుల ప్రతిభపై గ్రామ సర్పంచ్ తోట రమేష్, ఉప సర్పంచ్ గుంటి పుష్ప, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ సింగని మారుతి హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు ప్రసాద్, నవీన్ కుమార్, రేష్మ, సాయి ,నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇస్తున్న ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కింది

**-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 22 :** పేదవాడి పెద్దవాడి పళ్ళేంలో సన్న భియ్యం అన్నం ఒకేరకం గా ఉండాలనే లక్ష్యంతో,,,,,,,సన్న భియ్యం ఇస్తున్న ఘనత సిఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి అన్నారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 5వ,6వ వార్డుల పరిధిలో 15 లక్షల వ్యయంతో వాటర్ స్టోరేజ్ సంపుకు శనివారం కెకె మహేందర్ రెడ్డి సర్పంచ్ రచన మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు .ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఆందోళనలు చేయవలసిన పనిలేదని తమ దృష్టికి తెస్తే సమస్య వెంట మేమున్నాం అధికారులు ఉంటారు సమస్యలు పరిష్కరిస్తారన్నారు, ప్రజలు కూడా సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా సావధానంగా సానుకూలంగా వ్యవహరించి పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.సమస్య పరిష్కారం కావాలంటే దాని వెంట పడాలన్నారు, మన ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిన సమయంలో ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు ఇతర వాటర్ సోర్స్‌లు అందుబాటులో లేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, గ్రామంలోనే ఉన్న బోర్ మోటార్ నీటిని వినియోగించుకునేలా 5వ, 6వ వార్డుల పరిధిలో 15లక్షల వ్యయంతో వాటర్ స్టోరేజ్ సంపు మంజూరుకు సహకరించడం జరిగింది.ఈ ముఖ్యమైన ప్రజా అవసరాన్ని గుర్తించి నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి కి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు,ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డికి,జిల్లా కలెక్టర్ గారిమా అగర్వాల్‌కు సర్పంచ్ రచన మధుకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మిషన్ భగీరథ డివిజన్ అధికారి పావని,మండల ఎఈ వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగేలా రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, వైస్ చేర్మెన్ నేరల్లా నర్సింగం గౌడ్,ఏఎంసి డైరెక్టర్లు,పాటు గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ, మందాటి శారద, గౌడ లక్ష్మి, కొండ భరత్, రాగుల రోజా ఎఎంసి వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 22 :** సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఇ ఎస్మహాత్మా జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థులకు షి టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతూ, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి, టీనేజ్ గురించి, విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి అని , పోక్స్ యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని,అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ,మహిళలకు ప్రయాణ సమయం లో ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పద్మ గారు,ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ఎల్ గౌడ్ అంత్యక్రియలు

**-పాడె మోసిన కవ్వంపల్లి,సత్తు**

**శోకసంద్రంగా మారిన మన్నెంపల్లి**

**-కన్నీటితో వీడ్కోలు పలికిన కాంగ్రెస్ శ్రేణులు**



**చురకలు విలేకరి, తిమ్మాపూర్, ఆగస్టు 22 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎస్.ఎల్. గౌడ్) అంత్యక్రియలు శనివారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి.అంతిమయాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు ఎస్ఎల్‌గౌడ్ భౌతికకాయా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా పాడె మోశారు.అంతిమ యాత్రలో చివరి వరకు పాల్గొని ఎస్ఎల్ గౌడ్‌కు కన్నీటితో కడపటి వీడ్కోలు పలికారు.ఈ అంతిమ యాత్రలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కొండూరు సత్యనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, బొడ్డు సునీల్, లింగాల శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నందగిరి రవీం,ద్రచారి,ప్రధాన కార్య దర్శి ముసుకు ఉపేందర్ రెడ్డి,దావు సంపత్ రెడ్డి,సహకార సంఘాల చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి, ఒగ్గు దామోదర్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,నాగిశెట్టి రాజయ్య,రొంటాల లక్ష్మారెడ్డి,కీసర సంపత్,గాజుల మహేష్ ,ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి,పార్టీ నాయకులు పొట్ట శ్రీనివాస్ ,పోతుగంటి శ్రీనివాస్, టి.కిరణ్,మేడి అంజయ్య,జె.సంపత్, టి.కొమురయ్య, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్,పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్,బుధారపు శ్రీనివాస్,కందుల అశోక్ రెడ్డి,నాంపల్లి తిరుపతి,పులి ఆంజనేయులు,పొన్నం సత్యనారాయణ గౌడ్,పొన్నం రవిచంద్ర ,కటకం వెంకటరమణ,పడాల శంకరయ్య,చెప్యాల శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజయ్య,గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము,రమేష్,రెడ్డిగాని రాజు ,రాములు యాదవ్,మన్మోహన్‌రావు, రేవెల్లి రాజలింగం,కొరివి అరుణ్ కుమార్, బుర్ర శ్రీధర్‌గౌడ్ వివిధ గ్రామాల్లో సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సొసైటీ ప్రమాణస్వీకారం






**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 22 :** కమాన్‌పూర్ గ్రామ గౌడ సంఘం సొసైటీ నూతన కార్యవర్గం ఎల్లమ్మ గుడి వద్ద ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేశారు.ఇందులో అధ్యక్షుడుగా నగనూరి నర్సయ్యగౌడ్ ఉపాధ్యక్షుడు.రంగు శ్రీనివాస్‌గౌడ్ కోశాధికారిమల్యాల సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గట్టు సది గౌడ్ ముఖ్య సలహాదారుడుగా పొన్నం రామచంద్ర గౌడ్ అలాగే డైరెక్టర్లుగా గర్రెపల్లి వెంకన్న గౌడ్ పడాల తిరుపతి గౌడ్ గట్టు సమ్మయ్య గౌడ్ వెంగలి రాజ గౌడ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్ పొన్న వెంకన్న గౌడ్,పొన్నం సతీష్ గౌడ్ కమ్మగోని అనిల్ గౌడ్ పుల్ల చంద్రశేఖర్ గౌడ్,గౌరవ అధ్యక్షుడుగా రంగు సత్యనారాయణ గౌడ్ కమాన్ పూర్ గౌడ సంఘం సొసైటీ పాలక వర్గానికి నూతన పాలక వర్గం ఎన్నుకోబడినది.

# మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయిస్తా

**-సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మహిళాసంఘ భవనాన్ని మంజూరు చేయిస్తానని మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ మంజునాథ మహిళా సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థలాన్ని ఎంపిక చేసి భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఒక మహిళా సంఘానికి భవనం ఉన్నప్పటికీ మరొక మహిళా సంఘానికి భవనం లేకపోవడం నిజంగా బాధాకరమన్నారు తప్పకుండా స్థలం పరిశీలించి భవననిర్మాణం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని మహిళా సంఘసభ్యులకు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో వివో ఏ నీలిమ సంఘం అధ్యక్షురాలు భాగ్యమ్మ సిసిఆర్పి లింగాల లత మహిళలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 22 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ ఉప సర్పంచ్ కొండపురం వెంకటరెడ్డి తనుశ్రీ నూతన దంపతులను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి శనివారం ఆశీర్వదించారు.బొప్పాపూర్‌లోని వెంకటరెడ్డి స్వగృహానికి మహేందర్ రెడ్డి వెళ్ళి నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో చిలుకా గోరింకల కలకలం జీవించాలని ఆయన ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి కొండాపురం శ్రీనివాస్ రెడ్డి,బండారి బాల్రెడ్డి చల్ల పద్మారెడ్డి,ఏలూరి శ్రీనివాస్,మారుపాక బాలపోచయ్య,కొంగరి కిష్టా రెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుతాడి రజనీకాంత్ (23) గత నాలుగు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. గల్ఫ్ వెళ్లేందుకు చేసిన అప్పులతో పాటు తన ఇద్దరు అక్కల వివాహాలకు చేసిన అప్పులు కూడా ఉండటంతో వాటిని ఎలా తీర్చాలనే విషయమై కొంతకాలంగా మానసికంగా ఆందోళన చెందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.గత ఏడాది గల్ఫ్ నుంచి స్వగ్రామానికి వచ్చిన రజనీకాంత్ అప్పుల భారం కారణంగా జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు టవల్‌తో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బొప్పాపూర్ సర్పంచ్ దంపతులను సన్మానించిన రేపా నేతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉత్తమ సర్పంచ్‌గా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఎంపికై, పంద్రాగస్టు వేడుకల్లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు ఇల్లందుల గీతాంజలి, శ్రీనివాస్ రెడ్డిని మండల రెడ్డి ప్రొఫెషనల్ అసోసియేషన్ రేపా సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు లభించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు, రెడ్డి ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే మన శ్రేయోభిలాషులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,ఆగస్టు 22 :** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఇంపాక్ట్ ట్రైనర్లు దేవి లక్ష్మీనర్సయ్య, మేజిక్ రాజా,వన్‌టౌన్ ఎస్ఐ మనోహర్ అన్నారు.గోదావరిఖని విద్యానగర్‌లోని సింగరేణి హైస్కూల్‌లో శనివారం 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థుల మంచి కోరే శ్రేయోభిలాషులని, వారు చెప్పే మంచి మాటలను అర్థం చేసుకుని ఆచరించాలే తప్ప వారిపై స్పర్థ పెంచుకోకూడదని సోదాహరణంగా వివరించారు. మితిమీరిన సోషల్ మీడియా వినియోగం చదువుకు,భవిష్యత్‌కు ఆటంకం కలిగిస్తుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల జీవితాలు ఛిద్రమవుతాయని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటికి అలవాటు పడకూడదని సూచించారు. మత్తు పదార్థాలను విక్రయించే, వినియోగించే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ మనోహర్ కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి ముందుకు రావాలి

**-బీసీ జేఏసీ నేత చందుపట్ల జనార్ధన్**

**-ఏడో రోజుకు చేరిన దీక్షలు**

**-విలేకర్ల అర్ధనగ్న ప్రదర్శన**



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఆగస్టు 22 :** జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యను పరిష్కరించేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని సామరస్య ధోరణితో పరిష్కరించేందుకు కృషి చేయాలని బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అన్నారు. హుజూరాబాద్ పాత్రికేయుల స్థలాలపై కోర్టులో వేసిన అక్రమ కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.హుజూరాబాద్ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం ఏడో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా జర్నలిస్టులకు మద్దతుగా స్థానిక కళాకారులు తమ ఉద్యమ గీతాలు, ఆటపాటలతో ధర్నా శిబిరాన్ని హోరెత్తించారు.జర్నలిస్టులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి, ప్రజాప్రతినిధులు,అధికారుల మొండి వైఖరికి వ్యతిరేకంగా నినదిస్తూ నిరసన గళం విప్పారు.ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై స్వామిరెడ్డి కావాలనే కుట్రపూరితంగా కేసులు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండి పడ్డారు.ఆ పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే జర్నలిస్టులు నేడు తమ కనీస హక్కులైన ఇళ్ల స్థలాల కోసం రోడ్డెక్కి అర్ధనగ్నంగా నిరసన తెలపాల్సి రావడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటన్నారు. గతంలో నియోజకవర్గంలో తీవ్రంగా మారిన డంప్‌యార్డ్ సమస్యను స్థానిక నాయకులు ఏ విధంగానైతే చొరవ చూపి పరిష్కరించారో, అదే చిత్తశుద్ధితో జర్నలిస్టుల సమస్యను కూడా పరిష్కరించాలని అన్నారు. బయట విమర్శలు మానుకుని అధికారిక వేదికలపై చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని, స్థలాల కేటాయింపులో ఏవైనా చిన్నచిన్న సాంకేతిక లోపాలుంటే జర్నలిస్టులే సరిదిద్దుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వీరస్వామి,మండల కార్యదర్శి కోయల్ కార్ దుర్గాజి,జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే లక్ష్యంగా...

## సంక్షేమ, స్వయం ఉపాధి పథకాల అమలు



**-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 22 :** మహిళల సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందని కేకే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందనీ వెల్లడి. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్న మహేందర్ రెడ్డి ఓబులాపూర్, ఇందిరమ్మ కాలనీ (కేసీఆర్ నగర్)లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేకే మహేందర్‌రెడ్డి ఓబులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత కొత్త రవి గౌడ్ కొడుకు వివాహం జరుగగా నూతన వధువరులను ఆశీర్వాదించిన కేకే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల బతుకులు బాగుపడలేదని, పావలా వడ్డీకి సంబంధించిన పైసలను కూడా దోచుకున్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసి రాష్ట్రంపై ఆర్థిక భారం మోపింది.రాష్ట్రంపై ఉన్న అప్పులకు మిత్తీలు కడుతూనే.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నమూ మహిళలకు ఆర్థిక, రాజకీయ స్వావలంబన కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కేకే స్పష్టం చేశారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు బాటలు వేసిన ఘనత దివంగత రాజీవ్‌గాంధీదే.గత బీఆర్ఎస్ సర్కార్ అంత్యోదయ కార్డుల విధానానికి స్వస్తి పలికితే ,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి, స్వయం ఉపాధి కల్పనపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.



## మంత్రి చొరవతో వైకుంఠ రత్నం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, ఆగస్టు 22 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీకి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు వైకుంఠ రథం రావడం జరిగిందని కమాన్ సర్పంచ్ రంగు సతైన గౌడ్ తెలిపారు.మండల అభివృద్ధిలో భాగంగా కమాన్‌పూర్ గ్రామపంచాయతీకి వైకుంఠ రథం మంజూరైనట్లు సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో ఈ వాహనం మంజూరైనట్లు పేర్కొన్నారు.గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు అంత్యక్రియల సమయంలో రవాణా పరంగా ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ప్రయోజనకరమన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ వాహనం అండగా నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు వైకుంఠ రథం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్, పచ్చునూరి రాజ్‌కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లిలో వైభవంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నపూజ ,సహస్ర పుష్పార్చన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలను రాచర్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు.

# సిపిఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఆగస్టు, 22 :** రాష్ట్రం లో పనిచేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే కొనసాగించాలని తెలంగాణ కమర్షి యల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు లకు ఒక లేఖ రాస్తూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎంతోమంది ఉద్యోగులకు సంబంధించిన సమస్య గతంలో ఎన్నికల సందర్భంలో అప్పటి పిసిసి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పి ఆర్ సి ఆరు డి ఏ లు జిపిఎఫ్ కు సంబంధించిన అనేక రకాల బిల్లులను అన్నిటిని వెంటనే మంజూరు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు అందజేయవలసిన అవసరం ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు మెడికల్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఇంకెప్పుడు మంజూరు చేస్తారు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల జీవితంలో నుండి పెన్షనర్ల జీవితంలో నుండి ప్రతినెల ప్రభుత్వ ఖజానాలో డబ్బులు జమ అవుతున్నాయి కానీ మెడికల్ హెల్త్ స్కీమ్ ఇప్పటివరకు మంజూరు కాలేదు కావున వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పట్టు సాగు చేయండి.. లాభాలు పొందండి

**-సింగాపురంలో..రైతులకు పట్టు పరిశ్రమపై అవగాహన సదస్సు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 22 :** రైతులు పట్టు పరిశ్రమపై ఆసక్తి చూపాలని,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయని, ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తాయని, పట్టు సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని శాస్త్రవేత్తలు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మేరా రేశం మేరా అభిమాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా పట్టు పరిశ్రమ పై రైతులకు అవగాహన కార్యక్రమం హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామ రైతు వేదికలో శనివారం స్థానిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పట్టు పరిశ్రమ బోర్డు శాస్త్రవేత్త-డి డా.గులాబ్ ఖాన్,జిల్లా పట్టు పరిశ్రమ శాఖ జిల్లా నోడల్ అధికారి బానోతు వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యవసాయ,అనుబంధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.ఏటియం ఎ డైరెక్టర్ శ్రీ చత్రు నాయక్,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కరీంనగర్‌కు చెందిన టి ఆర్ వి కె వ్యవసాయ శాస్త్రవేత్త అగ్రోనమిస్ట్ డా. మధుకర్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి జి. సునీత, వ్యవసాయ అధికారి చందా భూమిరెడ్డి, సింగాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య, స్రవంతి పాల్గొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. గులాబ్ ఖాన్ పట్టుపరిశ్రమను లాభదాయకమైన, స్థిరమైన వ్యవసాయ ఆధారిత వృత్తిగా చేపట్టే అవకాశాలను రైతులకు వివరించారు. అధిక దిగుబడినిచ్చే నూతన మల్బరీ రకాలైన ఏ జి బి-8, జి 2,జి 4,ఎస్-134గురించి వివరించి ,అధిక నాణ్యత కలిగిన మల్బరీ ఆకుల ఉత్పత్తి మరియు శాస్త్రీయ పద్ధతుల్లో పట్టు పురుగుల పెంపకంలో వాటి ప్రాధాన్యతను వివరించారు. అధిక దిగుబడినిచ్చే నూతన పట్టు పురుగు జాతులు/సంకర జాతులైన టి టి 21 ఐ టి టి54,ఎంవి1 ఐఎస్ 8గురించి రైతులకు అవగాహన కల్పించారు. వీటి ద్వారా కోకూన్ దిగుబడి పెంచుకోవడం తో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగు పరచుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. పట్టు పరిశ్రమ జిల్లా నోడల్ అధికారి బానోతు వెంకన్న.. పట్టు పరిశ్రమ రంగంలో ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ ప్రభుత్వ రాయితీలు, పథకాలు మరియు సహాయ కార్యక్రమాలను రైతులకు వివరించారు. మల్బరీ తోటల స్థాపన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల స్వీకరణ మరియు పట్టు పురుగుల పెంపకం చేపట్టేందుకు శాఖ ద్వారా అందుబాటులో ఉన్న సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మానికి హాజరైన అధికారులు, వనరుల వ్యక్తులు, రైతులు ఇప్పటికే చేపడుతున్న వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు పట్టు పరిశ్రమను సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా చేపట్టాలని సూచించారు. పట్టు పరిశ్రమ ద్వారా వ్యవసాయ వనరులను, కుటుంబ శ్రమను సమర్థవంతంగా వినియోగించు కుంటూ అదనపు,నిరంతర ఆదాయాన్ని పొందే అవకాశం ఉందన్నారు. మెరుగైన మల్బరీ రకాలు,అధిక దిగు బడినిచ్చే పట్టు పురుగు జాతులు, శాస్త్రీయ ఉత్పత్తి సాంకేతిక తలు, ప్రభుత్వ పథకాలు, పట్టు పరిశ్రమ ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఏ టి యం ఎ డైరెక్టర్ శ్రీ చత్రు నాయక్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం టిఆర్‌వి కె వ్యవసాయశాస్త్రవేత్త అగ్రోన మిస్ట్ డా. మధుకర్ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు జి. సునీత, వ్యవసాయ అధికారి చందా భూమిరెడ్డి, సింగా పూర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య, స్రవంతి, అధిక సంఖ్యలో పట్టు రైతులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య తీవ్ర అక్షేపనీయం



**చురకలు ప్రతినిధి,వరంగల్ ఆగస్టు 22 :** నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యను సామాజిక న్యాయ వేదిక (సోషల్ జస్టిస్ ఫోరం) నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వరంగల్ ఎంజీఎం ప్రాంతంలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి జ్ఞాపకార్థం, ఆమె హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా కోశాధికారి బలవారి సుధీర్ ఆధ్వర్యంలో కార్య కర్తలు,పాఠశాల కరెస్పాండెంట్లు, ప్రిన్సి పాల్స్,నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు.ఉపాధ్యాయులపై దాడులు విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగు రాష్ట్రాలలో విద్యార్థులే ఉపాధ్యాయులను హత్య చేసిన సందర్భాలు లేవని,విద్యాసంస్థలలో ప్రిన్సిపాల్ స్థాయి వ్యక్తి హత్యకు గురికావడం సమాజానికే మచ్చ అని సోషల్ జస్టిస్ ఫోరం గౌరవ అధ్యక్షులు సామల సుధాకర్, రాష్ట్ర ప్రధాన సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలు విచ్చల విడిగా లభించడం పోలీసు, ఇంటెలి జెన్స్,ఎక్సైజ్ శాఖల వైఫల్యమేనని ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ ఆరోపించారు.హత్య జరిగి వారం రోజులు కావస్తున్నా సీసీ కెమెరాల్లో కనిపిస్తున్న వ్యక్తులు తమ కుమారుడు కాదని తల్లిదండ్రులు చెప్పడం, పోలీసు అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని నాయ కులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ హత్యపై సమగ్ర నిజనిర్ధారణ కమిటీని వేసి,అసలైన హంతకులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు యాశెట్టి రాజేందర్ పటేల్, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు జోడుముంతల అనిత,రవీందర్,మురళీ యాదవ్, ఎంజీఎం హాస్పిటల్ నాయకులు రాజేష్, పలు పాఠశాలల కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే ఊరుకోం

**- సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు రేపల్లె స్వర్ణజ**



**చురకలు ప్రతినిధి,వరంగల్ ఆగస్టు 22 :** కాంగ్రెస్ పార్టీలోని కొందరు అగ్రకుల నాయకులు మొదటి నుండి బీసీ మహిళా నాయకురాళ్లను టార్గెట్ చేస్తూ అవమానిస్తున్నారని సోషల్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు రేపల్లె స్వర్ణజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బీసీ మహిళా నాయకురాలికి మంత్రి పదవి ఇస్తే, ఆ పదవి తమ దయాదాక్షిణ్యాల వల్లనే వచ్చినట్లు భావించడం మరియు తమకు లోబడి పనిచేయాలని చూడటం సరైన పద్ధతి కాదని ఆమె స్పష్టం చేశారు.బీసీ మహిళా మంత్రిపై జరుగుతున్న కుట్రలను తక్షణమే మానుకోవాలని, ఒకవేళ ప్రభుత్వం ఆ మంత్రిని పదవి నుండి తొలగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్వర్ణజ హెచ్చరించారు. అగ్రకుల నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం బీసీ నాయకులను తొక్కేసే యత్నాలను సోషల్ జస్టిస్ ఫోరం ఎంతమాత్రం సహించదని స్పష్టం చేశారు.

# ఘనంగా ప్రెస్‌క్లబ్ కోశాధికారి తగరం రాజు జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,మంథని, ఆగస్టు 22 :** మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కోశాధికారి తగరం రాజు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.పలువురు జర్నలిస్టు మిత్రులు,ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొని తగరం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరికుమార్,ప్రధాన కార్యదర్శి పోతారాజు సమ్మయ్య, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతీ, కొమురోజు చంద్రమోహన్,అంకరి ప్రకాష్, లక్కాకుల నాగరాజు,బాసాని సాగర్,కేసరపు రవి,బండారి సమ్మయ్య, పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జగన్మోహన్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఆగస్టు 22 :** గత రెండు దశాబ్దాలుగా తెలంగాణా సాహితీ రంగంలో విశేష సేవలందిస్తున్న తెలంగాణా తెలుగు భాష సంరక్షణ సంఘం నూతన కార్యవర్గంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు, ప్రముఖకవి రచయిత తుంబూరు జగన్మోహన్ కు స్థానం లభించింది. ఈ మేరకు తెలుగు భాష సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసిద్ధ సాహితీవేత్త దాస్యం సేనాధిపతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలకు చెందిన తుంబూరు జగన్మోహన్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే కవిగా, రచయితగా వివిధ వాట్సాప్ గ్రూపుల్లో రచనలు చేస్తున్నారు. ఉదయసాహితి సంస్థ నిర్వహిస్తున్న నేటికవిత సమూహంలో 300 లకు పైగా కవితలు రాసి కవితా భూషణ అవార్డు అందుకున్నారు, పలు పత్రికల్లో, సంకలనాలలో సైతం ప్రచురణకు నోచుకున్నాయి. కవితలు, హైకూలు,గజల్లు, నానీలు,శ్రీపదాలు, లాంటి సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేస్తు సాహితీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ తెలుగు భాష సంరక్షణ కోసం తనవంతు పాత్రను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని, తనను ఎంపిక చేసిన సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు, రాష్ట్ర కమిటీ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై ‘జెన్-జీ వాచ్‌డాగ్’ నిఘా

**-అవినీతికి చెక్ పెట్టేందుకు 40-50 మందితో విజిలెన్స్ కమిటీ**

**-వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్ ఆగస్టు 22 :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు. నగరంలో తొలిసారిగా యువతను భాగస్వామ్యం చేస్తూ లి‘జెన్-జీ విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీ’లిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

**కరీంనగర్ మైత్రి హోటల్‌లో**

శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో రాజేందర్‌రావు ఈ కీలక ప్రకటన చేశారు.

**అవినీతిపై ప్రజలే ‘వాచ్‌డాగ్’**

నగరపాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంజనీరింగ్ పనులు, టౌన్ ప్లానింగ్ వ్యవహారాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా 40 నుంచి 50 మందితో ప్రత్యేక విజిలెన్స్ వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని రాజేందర్‌రావు తెలిపారు. ఈ కమిటీలో యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్‌తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతను ఎంపిక చేస్తామని చెప్పారు. “అవినీతిని చూస్తూ ఊరుకునే పరిస్థితి ఇక ఉండదు. ప్రజల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి లెక్క ఉండాలి. ప్రతి పనిపై ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి” అని రాజేందర్‌రావు స్పష్టం చేశారు.

**ఆర్టీఐతో సమాచారం.. క్షేత్రస్థాయిలో తనిఖీలు**

నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించి, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ఏ డివిజన్‌లో ఏ పని మంజూరైంది? ఎంత నిధులు కేటాయించారు? టెండర్ విలువ ఎంత?పనులు ఎక్కడ జరుగుతున్నాయి? నాణ్యత ఎలా ఉంది? బిల్లులు ఎలా చెల్లించారు? వంటి అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. పేపర్లపై ఒకలా.. క్షేత్రస్థాయిలో మరోలా ఉండే పరిస్థితులకు చెక్ పెట్టడమే వాచ్‌డాగ్ కమిటీ లక్ష్యమని పేర్కొన్నారు.

**టౌన్ ప్లానింగ్‌పై ప్రత్యేక నిఘా**

కరీంనగర్ నగరంలో పెద్ద పెద్ద కాంప్లెక్సులు, వాణిజ్య భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన అనుమతులపై కూడా వాచ్‌డాగ్ కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాజేందర్ రావు తెలిపారు. సాంక్షన్డ్ ప్లాన్, నిర్మాణం జరిగిన తీరు,అనుమతులకు విరుద్ధంగా డివియేషన్లు ఉన్నాయా? తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని చెప్పారు. “అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి అనే పరిస్థితి ఉండకూడదు. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి” అన్నారు.

**‘చైన్ గ్యాంగ్’ వ్యవహారాలపైనా నిఘా**

నగరపాలక సంస్థలో చైన్‌మెన్‌లు, డ్రైవర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరుల ద్వారా అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాజేందర్‌రావు పేర్కొన్నారు.అలాంటి ఆరోపణలు,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు,మధ్యవర్తిత్వ వ్యవహారాలపై కూడా వాచ్‌డాగ్ కమిటీ దృష్టి సారిస్తుందని చెప్పారు.“ఎవరైనా అధికారిక వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే..ఆ వ్యవహారాన్ని కూడా పరిశీలిస్తాం.ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ వ్యవహారాన్నీ వదిలిపెట్టం” అని అన్నారు.

**ఏసీబీ తలుపు తట్టడం ఆందోళనకర పరిణామం**

ఇటీవల నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాజేందర్‌రావు స్పందించారు.“టౌన్ ప్లానింగ్ విభాగం వద్దకు ఏసీబీ అధికారులు వచ్చే పరిస్థితి ఏర్పడిందంటే.. అక్కడ సమస్య ఎంత తీవ్రమైనదో ప్రజలు అర్థం చేసుకోవాలి. అవినీతికితావులేని వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉంది” అన్నారు.

**ప్రధాన చౌరస్తాల్లో ‘వాచ్‌డాగ్’ నంబర్లు**

ప్రజలు నగరపాలక సంస్థ అధికారులతో లేదా టౌన్ ప్లానింగ్ విభాగంతో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సమాచారం అందించేలా ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తామని రాజేందర్‌రావు తెలిపారు.వాచ్‌డాగ్ కమిటీ సభ్యుల సంప్రదింపు నంబర్లను నగరంలోని ప్రధాన చౌరస్తాల్లో హోర్డింగుల ద్వారా ప్రదర్శిస్తామని చెప్పారు.అవసరమైన హోర్డింగుల ఏర్పాటుకు తన సొంత ఖర్చుతో ముందుకు వస్తానని తెలిపారు. వెలిచాల ప్రజా కార్యాలయం ద్వారా కూడా ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**‘క్లీనింగ్ ఆపరేషన్’కు శ్రీకారం**

నగరపాలక సంస్థలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యవహారాలను గుర్తించి, వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా ‘క్లీనింగ్ ఆపరేషన్’ నిర్వహిస్తామని రాజేందర్‌రావు ప్రకటించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన విధానాలను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

**బీఆర్ఎస్ కంటే బీజేపీ పాలనలో అవినీతి ఎక్కువ..**

కరీంనగర్ నగరపాలక సంస్థలో గత బీఆర్ఎస్ పాలకుల కంటే ప్రస్తుతం బీజేపీ పాలకుల హయాంలో అవినీతి వ్యవహారాలు మరింత పెరిగినట్లు తమకు సమాచారం వస్తోందని రాజేందర్‌రావు ఆరోపించారు. “ఎవరు అధికారంలో ఉన్నా అవినీతికి కాంగ్రెస్ వ్యతిరేకమే.ప్రజల డబ్బు దుర్వినియోగం కాకూడదు.పాలకులు మారినా వ్యవస్థలో పారదర్శకత రావాలి” అన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ సమానంగా అందించడంతో పాటు పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదు.మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను రాజేందర్‌రావు తప్పుబట్టారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేకపోయినా ముఖ్యమంత్రి, మంత్రిపై అనుచితంగా విమర్శలు చేయడం సరికాదన్నారు.“రెండు మూడు సార్లు ఇదే విధంగా వ్యవహరించారు.ప్రజల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుస్మిత క్షమాపణలు చెప్పాలి” అని డిమాండ్ చేశారు. 22ఏ భూముల సమస్యకు త్వరలో పరిష్కారంకరీంనగర్ లో 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. రేకుర్తి, విద్యానగర్,కొత్తపల్లి ప్రాంతాలకు సంబంధించి దాదాపు 140 సర్వే నంబర్లలో సుమారు వెయ్యి ఎకరాల వరకు భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లినట్లు బాధితులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లల చదువులు, వివాహాలు, ఇతర అవసరాలకు కూడా డబ్బు సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సుమారు 300 మంది బాధితులను వెలిచాల ప్రజా కార్యాలయానికి పిలిపించి వారి సమస్యలను స్వయంగా విన్నానని రాజేందర్‌రావు తెలిపారు. అనంతరం సమస్య పరిష్కారం కోసం జగిత్యాలకు వెళ్లి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశానని చెప్పారు.మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. 22ఏ సమస్యపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో రెండు సార్లు మాట్లాడానని రాజేందర్ రావు తెలిపారు. “ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్థాయిలో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి. అతి త్వరలోనే 22ఏ బాధితులకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ఉంది” అని రాజేందర్‌రావు అన్నారు.

**వేల ఎకరాల భూముల చిక్కుముడి విప్పుతాం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లాయని రాజేందర్‌రావు ఆరోపించారు.ఆ సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించి బాధితులకు ఉపశమనం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.“22ఏ సమస్య పరిష్కారమైతే వేలాది కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం లభిస్తుంది.పరిష్కారం లభించే వరకు బాధితులకు అండగా ఉంటాం” అని రాజేందర్‌రావు స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్,ఆకుల నందిని ఉదయ్, విక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు,గంట శ్రీనివాస్ సర్పంచులు ,కమలాకర్ గౌడ్, తిరుపతిరెడ్డి బోగొండ ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకరు జగ్గానీ కనకయ్య, ఎండి ఖాజా రావనవేని సంపత్,కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్ మూల కృష్ణారెడ్డి,గసి కంటి కుమార్,సముద్రాల రమణారావు, వేల్పుల వెంకటేష్ అనంతుల రమేష్ జల్లోజు శ్రీనివాస్ పత్యం రాజేష్, వేముల శ్రీనివాసు, సలీం తిప్పారపు శ్రీనివాస్, కపిల్ మాధవ్,కనకరాజు, వెలిచాల యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, గండి గణేష్ ఉపసర్పంచ్ కాశీపాక రాకేష్,సలీం,చిందం శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకుడు కోహెడ వేణు, మీసా రమాదేవి కర్రె పావని, పోరండ్ల రమేష్ సత్తినేని శ్రీకాంత్, 22 ఏ భూ బాధితుల ఐక్యవేదిక అధ్యక్షుడు పాషా మోహన్ రెడ్డి, రేకుర్తి మాజీ ఉపసర్పంచ్ గొల్ల కృష్ణయ్య, సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో

# ఘనంగా ఆరెంజ్ కార్నివల్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 22 :** జగిత్యాల పట్టణంలోని శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు ఆరెంజ్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల నిర్వహకులు మాట్లాడుతూ ఆరెంజ్ కలర్‌కు ప్రత్యేకత చాలా ప్రత్యేకత ఉందని,ఉత్సాహం, ఆనందం,శక్తి మరియు సృజనాత్మకతను సూచిస్తుందని వారు గుర్తు చేస్తూ విద్యార్థులకు వివిధ రకాల పద్ధతులతో వివిధ రకాల వస్తువులను వివిధ ఆరెంజ్ రంగుతో ప్రదర్శించి చూపెట్టాలన్నారు. ఆత్మవిశ్వాసం, ధైర్యం మరియు చైతన్యాన్ని సూచిస్తుందని,ఈ రంగు మనలో సానుకూల ఆలోచనలు, ఉత్సాహం,చురుకుదనాన్ని పెంపొందిస్తుందన్నారు.పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగావిద్యార్థులకు అనేక సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంగణాన్ని వివిధ రకాల ఆరెంజ్ కలర్ వస్తువులతో చాలా చక్కగా అలంకరించి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీక్లీ పరేడ్‌తో

# పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, ఫిట్నెస్



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగస్టు, 22 :** నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ సబ్‌డివిజన్లు, సర్కిల్ పరిధుల్లోని పోలీస్ సిబ్బందికి ఈ రోజు ఉదయం వీక్లీ పరేడ్ నిర్వహించారు. నిర్ణీత సమయానికి సిబ్బంది బేస్‌లైన్ ఫాలిన్‌లో పాల్గొని, అనంతరం పరేడ్ నిర్వహించారు. నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్, నిర్మల్ రూరల్ సర్కిల్, సోన్ సర్కిల్ పరిధిలోనీ పోలీస్ సిబ్బందికి, భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి భైంసా టౌన్ పోలీస్ స్టేషన్‌లో వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వీక్లీ పరేడ్ ద్వారా పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సమన్వయం పెంపొందుతాయని తెలిపారు. విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విధుల మధ్య సమయం దొరికినప్పుడల్లా వ్యాయామం చేయడం, ఫిట్నెస్‌ను నిరంతరం కాపాడుకోవడం ద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చున్నారు. పోలీసులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని, చెడు వ్యసనాలు మరియు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత, ఆరోగ్య లేదా విధులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో భైంసా అడిషనల్ ఎస్పీ సాయి కిరణ్, సిఐలు, ఎస్ఐలు మరియు కానిస్టేబుల్ పాల్గొన్నారు